అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి
1
సోమవారం 05 జూన్ 2023



ఉష్ణోగ్రతలు

	గరిష్ట	కనిష్ట
నల్లగొండ	38.5	24.6
సూర్యాపేట	44.5	36.7
యాదాద్రిభువనగిరి	41.8	24.2

8న కల్నల్ సంతోష్‌బాబు విగ్రహావిష్కరణ

నవతెలంగాణ-కోదాదరూరల్

ఈనెల 8 న వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో మహావీరచక్ర కల్నల్ బిక్కు మళ్ళ సంతోష్‌బాబు విగ్రహావిష్కరణకు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని వాసవి క్లబ్ రీజియన్ చైర్మెన్ జగనీ ప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పట్టణంలో నాగు బండి రామ్మూర్తి నగర్, విష్ణు రామ్ సినిమా థియేటర్ ఎదురుగా ప్రధాన రహదారిపై ఈనెల 8వ తేదీన ఉదయం 9 గంటలకు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షురాలు పాలకుర్తి గాయత్రీ, ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్, మేజర్ జనరల్ రంజిత్ సింగ్ మార్నల్‌ల చేతుల మీదుగా విగ్రహాన్ని ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేసి సంతోష్‌బాబు విగ్రహం వద్ద నివాళులు అర్పించాలని కోరారు.

పాదూరి శ్రీనివాస్‌రెడ్డి మరణం జేవీవీకి తీరనిలోటు

- తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలకుర్తి కృష్ణమూర్తి

నవతెలంగాణ-నల్లగొండ

పాదూరి శ్రీనివాసరెడ్డి మరణం జేవీవీకి తీరనిలోటని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలకుర్తి కృష్ణమూర్తి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని యూటీఎఫ్ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన జన విజ్ఞాన వేదిక ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ అధ్యక్షులు పాదూరి శ్రీనివాస్‌రెడ్డి సంతాప సభకు ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. శ్రీనివాస్‌రెడ్డి ఉపాధ్యాయ వృత్తిని కొనసాగిస్తూనే జనవిజ్ఞాన వేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షుడుగా పనిచేస్తూ మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్య పరచటానికి కృషి చేస్తూ శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడానికి అనేక కార్యక్రమాలు చేపట్టారని ఆయన సేవలను కొనియాడారు. ఉపాధ్యాయుడిగా ఎన్నో పాఠశాలలను ఉన్నత పాఠశాలలుగా అప్‌గ్రేడ్ చేసి విద్యార్థులను ఉన్నత స్థానాలలో ఎదగటానికి కృషి చేశారని, వీరి మరణం వారి కుటుంబానికే కాక సమాజానికి కూడా తీరని లోటన్నారు. ఇలాంటి సామాజిక స్పృహ కలిగిన ఉపాధ్యాయులు సామాజిక సేవా కార్యకర్తలు సమాజానికి అవసరమని, దేశం శాస్త్ర సాంకేతిక రంగాలలో అభివృద్ధి



చెందాలంటే పాఠశాల విద్య నుండే విద్యార్థులకు శాస్త్రీయ దృక్పథాన్ని శాస్త్రీయ అవగాహనను కలిగించాలని తెలిపారు. విజ్ఞానదర్శిని రాష్ట్ర అధ్యక్షులు తాటి రమేష్ మాట్లాడుతూ శ్రీనివాస్‌రెడ్డి లాగా సామాజిక స్పృహ, శాస్త్రీయ విలువలను కలిగిన నాయకులను భవిష్య తరాల వారికి అందించటానికి మేధావులు కృషి చేయాలని కోరారు. సామాజిక కార్యకర్త దేవి మాట్లాడుతూ మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా జిల్లాలో అనేక ప్రదర్శనలు ఇచ్చిన పాదూరి శ్రీనివాస్‌రెడ్డి మహిళలను చైతన్యపరచటానికి కృషి చేశారని తెలిపారు. టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు సైదులు అధ్యక్షత న జరిగిన సంతాప సభలో టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు ముదిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, నాగమణి, జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం, టాప్రా రాష్ట్ర కార్యదర్శి శ్రీమతి డాక్టర్ ఎల్.అరుణ, జేవీవీ రాష్ట్ర కార్యదర్శి నన్నూరి వెంకటరమణారెడ్డి, జేవీవీ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి వనం శాంతి కుమార్, చదువు- వెలుగు పూర్వ జిల్లా కోఆర్డినేటర్ వీరారెడ్డి గారు ప్రజానాట్య మండలి రాష్ట్ర అధ్యక్షులు వీ.ఆనంద్, రాష్ట్ర ప్రధాన, కార్యదర్శి కట్టా రమేష్ , యూటీఎఫ్ సీనియర్ నాయకులు పాదూరి విద్యాసాగర్‌రెడ్డి, టాప్రా జిల్లా అధ్యక్షులు నూకల జగదీశ్ చంద్ర, జిల్లా ప్రధాన కార్యదర్శి పందిరి శ్యాంసుందర్, జిల్లా గౌరవ అధ్యక్షులు కుకుడాల గోవర్ధన్, జిల్లా పౌర స్పందన వేదిక జిల్లా అధ్యక్షులు పాల్వాయి అంజిరెడ్డి, యూటీఎఫ్ జిల్లా పూర్వ అధ్యక్షులు ఎస్. ఆంజనేయులు, జేవీవీ జిల్లా ప్రధాన కార్యదర్శి అమరయ్య, యూటీఎఫ్ నాయకులు నవీన్ రెడ్డి, రవీందర్, చింతల యాదగిరి, బుచ్చిరెడ్డి, రవీందర్, పగటిపాటి నరసింహ, శ్రీనివాస్‌రెడ్డి కుటుంబ సభ్యులు రాజేందర్‌రెడ్డి, అనురాధ, సునీత, సుష్మ పాల్గొన్నారు

తెలంగాణలోనే ఫ్రెండ్లీ పోలీస్

- షీటీమ్స్‌తో మహిళలకు రక్షణ
- శాంతిభద్రతలుకట్టడిలో ఉన్నందునే 50 వేల పరిశ్రమల స్థాపన,
- ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచనను అమలులో పెడుతున్న పోలీస్
- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

యావత్ భారతదేశంలో ఫ్రెండ్లీ పోలీస్ ఉన్నది ఒక్క తెలంగాణలోనేనని రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి పేర్కొన్నారు.షీటీమ్స్ తో మహిళలకు సంపూర్ణ రక్షణ కలిపిస్తున్న రాష్ట్రంగా తెలంగాణా ఘనతకెక్కిందని తెలిపారు.రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాలు సూర్యాపేటలో ఘనంగా కొనసాగుతున్నాయి. అందులో భాగంగా ఆదివారం స్థానికంగా పోలీస్ యంత్రాంగం నిర్వహించిన సురక్ష దినోత్సవానికి మంత్రి హాజరై మాట్లాడారు.కక్షలు కార్పణ్యాలతో తల్లడిల్లిన పల్లెల్లో శాంతి



కపోతాలు ఎగురుతున్నాయి అంటే అది ముఖ్యమంత్రి కేసీఆర్ ఘనతేనని కొనియాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకుంటున్న నిర్ణయాలను తూచ తప్పకుండా పోలీస్ శాఖా అమలు పరుస్తున్నందునే తొమ్మిదేళ్లలో శాంతి భద్రతలకు ఎక్కడ విఘాతం కలగ లేదన్నారు.ఫ్రాక్షన్ విలేజీల్లోనూ ప్రశాంతత ఫరీడవిల్లుతున్నది అంటే ప్రజా క్షమం మీద ముఖ్యమంత్రి కేసీఆర్ చూపుతున్న చొరవ మాత్రమేనన్నారు.ఆధునిక పరిజ్ఞానంతో శాంతిభద్రతలను పరిరక్షించేందుకే కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు అని అది ఇప్పుడు దేశానికే దిక్సూచి గా మారిందన్నారు.కొత్తగా ఏర్పడ్డ తెలంగాణా రాష్ట్రంలో తొమ్మిదేళ్లుగా కట్టడిలో ఉన్నందునే పారిశ్రామికవేత్తలు ముందుకొచ్చి 50 వేల పరిశ్రమలు నెలకొల్పారన్నారు.ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచనను పోలీస్ శాఖ అమలు పరుస్తునందునే తెలంగాణా పోలీస్ అద్భుత విజయాలు నమోదు చేసుకుందన్నారు.సూర్యాపేట డీఎస్పీ నాగభూషణం అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్, శాసనసభ్యులు గాదరి కిశోర్‌కుమార్, బొల్లం మల్లయ్యయాదవ్, మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాండ్ల అన్నపూర్ణమ్మ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, జెడ్పీ వైస్‌చైర్మెన్ వెంకట నారాయణగౌడ్,కలెక్టర్ వెంకట్రావు, ఎస్పీ రాజేంద్రప్రసాద్, డీఎస్పీలు వెంకటేశ్వరరెడ్డి,రవి తదితరులు పాల్గొన్నారు.అంతకు ముందు కొత్త బస్టాండ్ నుండి ఇంటిగ్రేటెడ్ మార్కెట్ వరకు ఎస్పీ రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో పోలీస్ యంత్రాంగం నిర్వహించిన ర్యాలీని మంత్రి జగదీశ్‌రెడ్డి పచ్చజెండా ఊపి ప్రారంభించారు.

కేసీఆర్ కుటుంబాన్ని గద్దెదింపుదాం

- తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు కోదండరాం

నవతెలంగాణ-సూర్యాపేట

నిరంకుశ అప్రజాస్వామిక అవినీతి సీఎం కేసీఆర్‌ను గద్దె దింపాల్సిన సమయం ఆసన్నమైందని తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు కోదండరాం పిలుపునిచ్చారు.ఆదివారం స్థానిక గాంధీపార్క్‌లో జరిగిన తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్లీనరీలో ప్రతినిధులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు.కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ఉద్యమ ఆకాంక్షలు నెరవేరకపోగా అన్ని రంగాల్లో తెలంగాణ విలువలు దిగజారిపోతున్నాయని విమర్శించారు. ఇలాంటి నియంతృత్వ ముఖ్యమంత్రిని గద్దె దింపడం కోసం సామాజిక ప్రజా స్వామికి తెలంగాణ నిర్మాణం కోసం జన సమితి ఎన్నికల్లో రంగం సిద్ధం చేస్తుందన్నారు.కాంగ్రెస్, బీజేపీలు కేసీఆర్‌ను ఎదుర్కొనే స్థితిలో లేవన్నారు.బీజేపీనేమో కేసీఆర్ పట్ల రాజకీయస్వార్థంతో కూడుకున్న ఉదారవైఖరితో వ్యవహరిస్తుందని తెలిపారు.కాంగ్రెస్ ఏమో కేసీఆర్‌ను ఎదుర్కొనేందుకు వ్యూహం రూపొందించుకోవడంలో విఫలమవుతుందని ఆరోపించారు. సామాజిక ప్రజాస్వామికశక్తులను పౌర సమాజాలతో సరికొత్త అలయన్స్ రూపొందించి కేసీఆర్‌ను ఓడిస్తామని తెలిపారు.కొన్ని



పత్రికలలో కావాలని జన సమితి పార్టీ మీద తప్పుడు ప్రచారం చేస్తూ ఏదో పార్టీలో విలీనం కాబోతుందని రాస్తున్నారని, ఇది ప్రజలను పక్కదో పట్టియడమేనన్నారు.తెలంగాణ జన సమితి కచ్చితంగా స్వతంత్ర ఉనికితో నిలబడి కలబడుతుందన్నారు. తెలంగాణ జనసమితి కార్యకర్తలంతా సైనికుల్లా పనిచేయాలని కోరారు.పార్టీ నిర్ణయించిన సీట్లలో అభ్యర్థుల గెలుపు కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. రాజకీయాలను వ్యాపారంచేసి ఆర్థిక ,రాజకీయాన్ని కలగలుపు చేసుకున్న కేసీఆర్ దుష్ట పాలనను అంతమొంది ంచాలని పేర్కొన్నారు.ప్లీనరీలో పలుఅంశాలపై పార్టీ నాయకులు ప్రవేశపెట్టిన తీర్మానాలను ప్రతినిధులు ఆమోదించారు.తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మార్జున్ ప్రవేశపెట్టిన రాజకీయ తీర్మానాన్ని ప్రతినిధులంతా ఏకగ్రీవంగా ఆమోదించారు.అనంతరం పార్టీ సంస్థాగత ఎన్నికల్లో భాగంగా ఎన్నికల అధికారిగా వ్యవహరించిన సత్యనారాయణ ఎన్నికల కోసం అధ్యక్ష ఎన్నిక కోసం నామినేషన్ స్వీకరించగా కోదండరాముడు బలపరుస్తూ మాత్రమే నామినేషన్లు ఫైల్ చేసినందున కోదండరాముని మరో దఫా పార్టీ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ప్రకటించారు. అంతకుముందు జనసమితి కార్యకర్తలు పట్టణంలో భారీ బైక్‌ర్యాలీ నిర్వహించారు.ఈ ప్లీనరీలో రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షులు పీఎల్ విశ్వేశ్వరరావు, ప్రధానకార్యదర్శులు అంబటి శ్రీనివాస్, గోపగాని శంకర్‌రావు, ముఖ్యరాజు, ఆశప్ప, నిజ్జన రమేష్, యువజన సమితి రాష్ట్ర అధ్యక్షులు సలీం పాషా, విద్యార్థి సమితి నాయకులు అరుణ్, సర్దార్ వినోద్, నారబోయినకిరణ్, గట్ల రమాశంకర్,మల్లయ్యయాదవ్, బొమ్మగాని వినయ్‌గౌడ్, కంబాలపల్లి శ్రీనివాస్, యాకోబు రెడ్డి ,వలి, వాళ్ళకి గోవర్ధన్, కొల్లు కృష్టారెడ్డి ,బచ్చలకూరిగోపి, సూర్యనారాయణ, బంధన్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఊర చెరువు భూమి ఆక్రమణ



- కుంటలో మట్టి తవ్వి చెరువులో పోసి శిఖం పేరుతో చెరువు భూమి ఆక్రమణ
- మరో రెండు రోజుల్లో చెరువుల పండుగ
- చోద్యం చూస్తున్న అధికారులు

నవతెలంగాణ-ఆత్మకూర్‌ఎస్

చెరువు శిఖంలోభూములు ఉన్న వారు కొందరు చెరువుని ఆక్రమించే ప్రయత్నంలో భాగంగా చెరువులో మట్టి పోసి ఎకరాల కొద్దిభూమిని ఆక్రమిస్తున్న సంఘటన మండలపరిధిలోని గట్టికల్‌లో ఆదివారం చోటు చేసుకుంది.ఏడాదికాలంగా చెరువులో మట్టిపోసి చెరువును ఆక్రమిస్తున్నా అధికారులు పట్టనట్టు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.స్థానికులు ఎవరైనా ఫిర్యాదు చేస్తే నామమాత్రంగా కేసులు పెట్టి పోలీసులు, ఫిర్యాదు చేసినట్లు చెప్పి అధికారులు తప్పుకుంటున్నారన్న విమర్శలు వినవస్తున్నాయి.చెరువులో ఎఫ్‌టీఎల్ హద్దు దిమ్మెలు వేసినప్పటికీ వాటిని కూడా పూడ్చి వేశారన్న ఆరోపణలు వచ్చాయి. గ్రామానికి చెందిన ఒకరు సమీపంలోని అదే గ్రామానికి చెందిన ఎర్రగుంట నుండి ట్రాక్టర్లు, జేసీబీసహాయంతో మట్టిని ఊరచెరువు దగ్గరగా తన సొంత భూమి సమీపంలో ఉన్న చెరువులో మట్టి పోసి ఆక్రమిస్తున్నాడని స్థానికులు ఆరోపించారు. నాలుగు రోజులుగా భారీగా మట్టి తోలుతున్నప్పటికీ అధికారులు తనకేమి పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.ఇప్పటికే రెండు ఎకరాలకు పైగా మట్టి పోసి చెరువుభూమిని ఆక్రమించాడని స్థానికులు ఆరోపించారు.అదేవిధంగా చెరువు సమీపంలో ఉన్న శిఖం భూముల వారు ఇదేవిధంగా రెండేండ్లుగా మట్టి పోసి ఆక్రమిస్తున్నారని ఆరోపించారు.ఈ విషయమై ఆదివారం అధికారులకు స్థానికులకు సమాచారం ఇవ్వగా రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకొని పనులు నిలిపివేశారు.చెరువు ఆక్రమణకు పాల్పడుతున్న వారిపై వాహనాలపై ఐబీ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.మరో రెండు రోజుల్లో చెరువుల పండుగ ఉన్నది ఆక్రమించించిన చెరువు భూములపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో చూడాలి.

చెరువును ఆక్రమిస్తే చర్యలు తప్పవు
తహసీల్దార్-పుష్ప

గట్టికల్ ఊర చెరువులో మట్టి పోసి చెరువు భూమిని ఆక్రమిస్తున్నట్లు సిబ్బంది ద్వారా సమాచారం ఉంది.చెరువులు ఆక్రమిస్తే చర్యలు తీసుకుంటాం.

పోలీసులకు పిర్యాదు చేస్తాం
ఐబీ ఏఈ- రామారావు

గట్టికల్ ఊర చెరువులో భూమి ఆక్రమించేందుకు అదే గ్రామంలోని ఎర్రకుంట మట్టి తరలిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు వెళ్లి పనులు నిలిపి వేశాం.చెరువు ఎఫ్‌టీఎల్ హద్దు దిమ్మెలను కూడా వదలకుండా మట్టి పోసి ఆక్రమిస్తున్నారని



వారిపై వారు ఉపయోగించిన వాహనాలపై చట్టపరంగా చర్యల కోసం పోలీసులకు పిర్యాదు చేశాం



సేంద్రీయ వ్యవసాయంపై దృష్టి సారించాలి

- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-నాగారం

రైతులు సేంద్రీయ పద్ధతుల ద్వారా వ్యవసాయంపై దృష్టిసరించాలని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. నాగారం మండల కేంద్రంలో తన వ్యవసాయ క్షేత్రంలో ఏరువాక కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభించి మాట్లాడారు. గత ప్రభుత్వంలో వ్యవసాయ భూములన్ని బీడులుగా ఉండేవని, నేడు కేసీఆర్ ప్రభుత్వంలో కాళేశ్వరం జలాలతో సస్యశ్యామలం అయిందన్నారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు చేసుకున్న తర్వాత రైతులకు ప్రభుత్వం విద్యుత్తు మార్కెటింగ్ వ్యవస్థను ముందు ఉంచాయని, ఇవే నేడు దేశానికి తెలంగాణ దిక్సూచిలా మారాయని తెలిపారు. పకృతి వైపరీత్యాల నుండి రైతు తన పంటను కాపాడుకోవడానికి సీఎం కేసీఆర్ పంటలను ముందుగా వేసుకోవాలని నిర్ణయించారని పేర్కొన్నారు. రైతులందరూ దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీ బడుగు లింగయ్యయాదవ్, తుంగతుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్, గుంటకండ్ల రామచంద్రరెడ్డి, గుంటకండ్ల వేమన్‌రెడ్డి, కలెక్టర్ వెంకట్రావు, నీటిపారుదల అధికారి రమేష్ బాబు, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ గుండ గాని అంబయ్య గౌడ్, కూరం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



రైతులకు అవగాహన కల్పించడంలో అధికారులు విఫలం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో పలు రకాల సూచనలు చేసినప్పటికీ పూర్తిస్థాయిలో అవగాహన కల్పించడంలో వ్యవసాయశాఖ అధికారులు విఫలమయ్యారని సామాజిక ఆర్టీఏ కార్యకర్త ఎస్‌కే.మన్సూర్ అన్నారు. ఆదివారం హుజూర్‌నగర్ నుండి మఠంపల్లి వెళ్లేరోడ్డు లోమగ్దుమ్ నగర్ గ్రామ పరిధిలో ఉన్న పొలాలలో ఉన్న వరి కోయ్యలక నిప్పు పెట్టడం వల్ల ఆ మంటలు రోడ్ల పక్కన ఉన్న చెట్ల పైకి బాకీ రోడ్ల వెంట ఉన్న పెద్ద పెద్ద వృక్షాలు కూడా తగలబడుతున్నాయన్నారు. అంతేకాకుండా రైతులకు అవగాహన లేక నిప్పు పెడుతున్నారని, ఈ విధంగా చేయడం వల్ల పంటలకు ఉపయోగపడే సూక్ష్మ జీవజాలం చనిపోయి పంటల దిగుబడి తగ్గుతుందన్నారు. అంతే కాకుండా పంటలకు చీడపీడలు రాకుండా నివారించే జీవజాలం కూడా చనిపోతుందన్నారు. దీనివల్ల రైతులకు ఏ విధంగా చూసుకున్నప్పటికీ నష్టమే తప్ప లాభం లేదని తెలిపారు. ఒక్కొక్కసారి గ్రామ సమీపంలో ఉన్న పొలాల్లో వరి కొయ్యాళ్ళకి ఈ విధంగా నిప్పు పెట్టి కాల్చడం వల్ల ఎండ వేడిమి గ్రామాల సమీపంలో ఉన్న ఇండ్లు అంటుకొనికి గ్రామాలు కూడా తగలబడే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ఇప్పటికైనా వ్యవసాయ అధికారులు రైతులకు సమావేశం ఏర్పాటు చేసి వరి కొయ్యలకు నిప్పు పెట్టడం వల్ల కలిగే నష్టాలను వివరించాలన్నారు.



మహిళా రెజ్లర్లకు న్యాయం చేయాలి

- యూటీఎఫ్ ఆధ్వర్యంలో టూకే రన్

నవతెలంగాణ-నల్లగొండ

భారత మహిళా రెజ్లర్లలకు న్యాయం చేయాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.రాజశేఖర్‌రెడ్డి అన్నారు. భారత మహిళా రెజ్లింగ్ క్రీడాకారులపై లైంగిక వేధింపులకు పాల్పడిన భారత రెజ్లింగ్ ఫెడరేషన్ అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌ను పదవి నుండి తొలగిస్తూ అరెస్టు చేయాలనే డిమాండ్‌తో రెజ్లింగ్ క్రీడాకారులు ఢిల్లీలో నిర్వహిస్తున్న పోరాటానికి సంఘీభావంగా ఆదివారం జిల్లా కేంద్రంలో ఎన్‌జీ కళాశాల నుండి వివేకానంద విగ్రహం మీదుగా తిరిగి ఎన్జీ కళాశాల వరకు టీఎస్ యూటీఎఫ్ నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో టూకే రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎం.రాజశేఖర్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రపంచ స్థాయిలో పథకాలు సాధించి ప్రపంచ స్థాయిలో భారతదేశానికి కీర్తి ప్రతిష్టలు తెచ్చిన మహిళ రెజ్లింగ్ క్రీడాకారులపై లైంగిక దాడి జరిగి వారు ఫిర్యాదు చేసిన దీనిపై కేంద్ర ప్రభుత్వం ఇంతవరకు చర్యలు తీసుకోకపోవడం భారత మహిళల పట్ల కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమన్నారు. పథకాలు తెచ్చినప్పుడు వారితో ఫోటోలు దిగి ట్వీట్‌లు చేసిన ప్రధానమంత్రి ఆ పతకాలు తెచ్చిన మహిళ రెజ్లింగ్‌లకు అన్యాయం జరిగితే ఇంతవరకు స్పందించకపోవడం శోచనీయమన్నారు. లైంగిక దాడి ఆరోపణలు ఎదుర్కొంటున్న బ్రిజ్ భూషణ్ చరణ్ సింగ్‌ను వెంటనే అరెస్టు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎడ్ల సైదులు, పెరుమాళ్ళ వెంకటేశం, ఉపాధ్యక్షురాలు బీ.అరుణ, కోశాధికారి శేఖర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శులు రామలింగయ్య, నరసింహ, వెంకన్న జిల్లా నాయకులు శ్యామ్, నరసింహ, పీ.సైదులు, కే. సైదులు, కే.రమణ, మధుసూదన్ వివిధ మండలాల బాధ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వేసవి తరగతులు నిర్వహించడం అభినందనీయం

నవతెలంగాణ-మద్దిరాల

జిల్లాలోనే విద్యార్థులకు వేసవి తరగతులు నిర్వహించిన ఏకైక గ్రామం రెడ్డిగూడెం అని విద్యార్థులకు వేసవి తరగతులు నిర్వహించడం అభినందనీయమని విద్యావేత్త, కాంగ్రెస్ జిల్లా నాయకులు నాగెల్లి అరుణ్‌కుమార్ అన్నారు.ఆదివారం గ్రామసర్పంచ్ బరపటి ఉపేందర్, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు దగ్గుల మల్లయ్యయాదవ్ సహకారంతో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం,బిస్కెట్లు అందించి మాట్లాడారు.గ్రామంలో గ్రామ



పెద్దలు దుగ్యాల శేషగిరిరావు,జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ రవీందర్‌రావు,ఉపసర్పంచ్ ఉపేంద్ర రవీందర్‌రావు, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు ఎండి మన్సూర్‌అలీ, ఉపాధ్యాయులు భీమరాజు వెంకటమల్లు తదితరుల సహాయంతో ఈ వేసవి పాఠశాల నిర్వచనం జరిగిందని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు.పాఠశాల ఉపాధ్యాయుల సహకారంతో విద్యార్థుల అభ్యున్నతికి రాబోయే రోజుల్లో తమ వంతు సహకారం అందిస్తామన్నారు. తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాల వైపు మళ్లొద్దని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు ఉన్నతమైన విద్యను అందిస్తారన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు రైతుబంధు సమితి అధ్యక్షుడు తాందారి ప్రతాప్‌గౌడ్,దుగ్యాల గోపి,బూర్గుల భిక్షం, పాఠశాల ఉపాధ్యాయులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ మోటార్ చోరీ

నవతెలంగాణ-ఆత్మకూర్‌ఎస్

మండలపరిధిలోని కోటపాడు గ్రామంలో ఎస్సారెస్పీ కాల్వకు అమర్చిన విద్యుత్ మోటార్‌ను గుర్తు తెలియని వ్యక్తులు శనివారం అపహరించినట్లు బాధిత రైతు కొచ్చర్ల ముత్యాలు ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
2
సోమవారం 05 జూన్ 2023





పజ్జూరి సత్తెమ్మ మృతి సీపీఐ(ఎం)కు తీరని లోటు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపెల్లి సైదులు

నవతెలంగాణ-మోతే



సీపీఐ(ఎం) సీనియర్ నాయకురాలు పజ్జూరి సత్యమ్మ(75) మృతి పార్టీకి తీరనిలోటని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు అన్నారు. మండల పరిధిలోని రాఘవాపురం గ్రామంలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకురాలు పజ్జూరి సత్యమ్మ(75) అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతి చెందారు. ఈ సందర్భంగా ఆయన సత్యమ్మ మృతదేహాన్ని సందర్శించి అరుణ పతాకాన్ని కప్పి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పజ్జూరి సత్తెమ్మ భర్త పజ్జూరి భద్రయ్య సుమారు 20 ఏండ్లపైగా సీపీఐ(ఎం) గ్రామ కార్యదర్శిగా, మండల కమిటీ సభ్యునిగా, వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ కమిటీ సభ్యునిగా పనిచేసి గ్రామంలో పార్టీని ముందుకు నడిపించడంలో కీలక పాత్ర పోషించారని ఆయన సేవలను కొనియాడారు. పజ్జూరి భద్రయ్య అడుగుజాడల్లో సత్తమ్మ నడుస్తూ చనిపోయేంతవరకు పార్టీ సభ్యురాలుగా పనిచేశారని అన్నారు. పార్టీ పట్ల అచంచలమైన విశ్వాసంతో కడవరకు పార్టీలో కొనసాగారని, ఆమె ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ముల్కూరి గోపాల్‌రెడ్డి, మండల కమిటీ సభ్యులు కిన్నెర పోతయ్య, గ్రామ కార్యదర్శి బూడిద లింగయ్య, గ్రామ ఉపసర్పంచ్ పజ్జూరి రేణుక శ్రీశైలం, బీఆర్ఎస్ నాయకులు మేకల ముత్తయ్య, భయ్యా మల్లయ్య, బూడిద శేఖర్, రిటైర్డ్ టీచర్ పజ్జూరి బిక్షం తదితరులు పాల్గొన్నారు.



నేడు ప్రజావాణి రద్దు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

దశాబ్ది ఉత్సవాల సందర్భంగా నేడు ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ టీ.వినయ్ కృష్ణారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా అధికారులు రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల నిర్వహణలో నిమగ్నమై ఉన్నందున సోమవారం నిర్వహించు ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు పేర్కొన్నారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని తెలిపారు.

ఆగ్రో ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మెన్‌ను కలిసిన అనిల్‌కుమార్

నవతెలంగాణ-పెద్దవూర



సాగర్ నియోజకవర్గ రైతులకి ఆధునిక యంత్ర పరికరాలని సబ్సీడీలో అందించి రైతులని ఆదుకోవాలని తెలంగాణ ఆగ్రో ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ తిప్పన విజయసిహమ్మారెడ్డికి ఏకే ఫౌండేషన్ చైర్మెన్ కట్టెబోయిన అనిల్‌కుమార్ ఆదివారం హైద్రాబాద్‌లో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సాంకేతికతో కూడిన వ్యవసాయ పరికరాలని రైతులందరికి వాటి ఉపయోగం తెలిసేలా వ్యవసాయ యంత్రాలు తయారు చేసే కంపెనీలతో నియోజకవర్గ ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. రైతులకి ఆధునిక యంత్ర పరికరాలని సబ్సీడీలో అందించి రైతులని ఆదుకోవాలని తెలిపారు. అదేవిధంగా ఏకే ఫౌండేషన్ ఆధ్వర్యంలో సాంకేతికతో కూడిన వ్యవసాయ పరికరాలని రైతులందరికి వాటి యొక్క ఉపయోగం తెలిసేలా వ్యవసాయ యంత్రాలు తయారు చేసే కంపెనీలతో అవగాహన కార్యక్రమాలు చేపట్టదలచామని ఆయనకు తెలిపారు. ఈ కార్యక్రమాలు నిర్వహనకి తమ సహాయ సహకారాలు అందించాలని కోరినట్టు పేర్కొన్నారు. ఏకే ఫౌండేషన్ అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కోసం నిర్వహిస్తున్న కార్యక్రమాలను చూసి అభినందించారు.

స్నేహితునికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



మండల పరిధిలోని కొండపాకగూడెం గ్రామానికి చెందిన గుండెబోయిన రామలింగయ్య గత పది రోజుల క్రితం ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ప్రమాదం జరిగిన సంఘటన తెలుసుకున్న 2004-2005 విద్యా సంవత్సరంలో నార్కట్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుకున్నా తోటి విద్యార్థులు ఆదివారం ఇంటి వద్ద పరామర్శించి ఒక హెల్మెట్, రూ .74 వేల ఆర్థిక సాయం అందజేసి ఆయన కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకున్నారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అలనాడు చదువు చెప్పిన గురువు సత్తిరెడ్డి, నలంద ఉన్నత పాఠశాల ప్రిన్సిపల్ రవీందర్‌రెడ్డి, చౌడంపల్లి సర్పంచ్ దుబ్బ మధు, శ్రవణ్ నగేష్, నవీన్, సతీష్, నరేష్ రామకృష్ణ, మధు, ఐలయ్య, సైదులు, అమరేందర్‌రెడ్డి, మహేష్ పలువురం విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామలింగయ్య భావోద్వేగంతో మాట్లాడుతూ తన గురువులకు తన తోటి విద్యార్థులకు అందరికీ నేను కూడా రుణపడి ఉంటాను, ఎవరికైనా ఏ ఆపద వచ్చినా నాకు తోచినంతలో సాయం చేసి తమ రుణం తీర్చుకుంటానని తెలిపారు.

విద్యుత్ విజయోత్సవాన్ని జయప్రదం చేయండి

నవతెలంగాణ-మిర్యాలగూడ

రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నేడు మిర్యాలగూడ నాగార్జునసాగర్ నియోజవర్గ పరిధిలో విద్యుత్ విజయోత్సవం నిర్వహిస్తున్నట్లు డీఈ వెంకటేశ్వర్లు తెలిపారు. ఆదివారం స్థానికంగా తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. దశాబ్ది ఉత్సవాల్లో సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ సంబరాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో విద్యుత్ ఎలా ఉందో తెలంగాణ ఏర్పడిన తర్వాత విద్యుత్ ఏ మేరకు సరఫరా అవుతుందో ఈ విజయోత్సవంలో వివరించనున్నట్లు చెప్పారు. మిర్యాలగూడ నియోజవర్గ పరిధిలోని విద్యుత్ విజయోత్సవం మిర్యాలగూడలోని శ్రీమన్నారాయణ ఫంక్షన్ హాల్‌లో, నాగార్జునసాగర్ నియోజవర్గ పరిధిలోని హాలియాలో శ్రీ లక్ష్మీ కల్యాణ ఫంక్షన్ హాల్‌లో విద్యుత్ విజయోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆయా నియోజకవర్గాలలోని విద్యుత్ వినియోగదారులకు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. విద్యుత్ అధికారులు వినియోగదారులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

కమలమ్మకు నివాళులు



నవతెలంగాణ-నాంపల్లి

నాంపల్లి మండల కేంద్రంలో నాలుగు దశాబ్దాలకుపైగా భోజనం హోటల్ నడుపుతూ ప్రజల మన్ననలు అందుకుంటూ అన్నపూర్ణగా నిలిచిన కస్తూరి కమలమ్మ శనివారం మర్రిగూడ మండలంలోని ఎరుగండ్లపల్లిలోని పుట్టింటికి వెళ్లి అకస్మాత్తుగా చాతిలో మంట వచ్చి అక్కడకక్కడే తుది శ్వాస విడిచారు. ఆమె మృతదేహాన్ని ఆదివారం ఉదయం నాంపల్లికి తీసుకువచ్చి కొన్ని గంటలపాటు ప్రజల దర్శనం కోసం హోటల్ వద్ద ఉంచారు. నాంపల్లి పట్టణ వాసులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆమె మృతదేహాన్ని దర్శించి ఘన నివాళులర్పించారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, కోఆపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ కుంభం కృష్ణారెడ్డి సమాచారం అందిన వెంటనే హైదరాబాదు నుండి హుటా హుటిన తరలివచ్చి శ్రద్ధాంజలి ఘటించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, కో ఆప్షన్ మెంబర్లు నాంపల్లి హనుమంతు, ఎస్కే.చాంద్ పాషా, పంచాయతీ కార్యదర్శి ఎండీ. సత్తార్, నాంపల్లి ప్రెస్ అధ్యక్షులు గాలెంక గురుపాదం, ఉపాధ్యక్షులు కోరే మురళి, ఎదుల్ల పృధ్వి, రాజశేఖర్‌రెడ్డి, గాదెపాక వేలాద్రి, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ మండల నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండల కేంద్రంలోని గుమ్మకొండ ఫంక్షన్ హాల్‌లో ముద్దం నరసింహగౌడ్ అధ్యక్షతన కాంగ్రెస్ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ముఖ్యఅతిథిగా టిపిసిసి ప్రధాన కార్యదర్శి మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జి చలమల్ల కృష్ణారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా చలమల్ల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ మర్రిగూడ మండల నూతన కమిటీ ఎన్నుకున్నారు. మండల పార్టీ అధ్యక్షులుగా ముద్దం నరసింహగౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నక్క తిరుపతయ్య, మండల మహిళా అధ్యక్షురాలు ఎర్ర అనిత, ఉపాధ్యక్షులుగా ఎన్నమనేని సుధాకర్‌రావు,బండ యాదయ్య కళ్లెం యాదగిరి రెడ్డి, మాధగోని కృష్ణయ్య,ప్రధాన కార్యదర్శిగా సిద్దాపురం జంగయ్య, కొట్టం శ్రీనివాస్‌యాదవ్ ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

సురక్షా దివాస్‌కు తరలిన మండల వాసులు

నవతెలంగాణ-నాంపల్లి

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నల్లగొండ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సురక్ష దివాస్ కార్యక్రమానికి నాంపల్లి మండల వాసులు ఆదివారం రెండు వాహనాలలో తరలి వెళ్లారు. తరలి వెళ్లిన వారిలో మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, కో ఆప్షన్ సభ్యులు, వార్డు సభ్యులు, మహిళా సంఘాలు, పాత్రికేయులు, యువజన సంఘాలు, ఫ్యాక్స్ డైరెక్టర్లు తదితరులున్నారు.

షీ టీమ్స్‌తో మహిళలకు రక్షణ

- శాంతి భద్రతలను పరిరక్షించేందుకే కమాండ్ కంట్రోల్ రూమ్
- సురక్ష దినోత్సవంలో మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి



నవతెలంగాణ-నల్లగొండ

షీ టీమ్స్‌తో మహిళలకు సంపూర్ణ రక్షణ కలిపిస్తున్న రాష్ట్రంగా తెలంగాణా ఘనతి కెక్కిందని విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. తెలంగాణా రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న తెలంగాణ దశాబ్దిఉత్సవాలు సందర్భంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సురక్ష దినోత్సవంలో ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కక్షలు కార్పణ్యాలతో తల్లడిల్లిన పల్లెల్లో శాంతి కపోతాలు ఎగురు తున్నాయి అంటే అది ముఖ్యమంత్రి కేసీఆర్ ఘనత అని కొనియాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకుంటున్న నిర్ణయాలను తూచ తప్పకుండా పోలీస్‌శాఖా అమలు పరుస్తున్నందునే తొమ్మిదేళ్లలో శాంతి భద్రతలకు ఎక్కడ విఘాతం కలగ లేదన్నారు. ఫ్రాక్షన్ విలేజీల్లోనూ ప్రశాంతత ఫరీడవిల్లుతున్నది అంటే ప్రజా క్షేమం మీద ముఖ్యమంత్రి కేసీఆర్ చూపుతున్న చొరవ మాత్రమేనన్నారు. ఆధునిక పరిజ్ఞానంతో శాంతి బద్రతలను పరిరక్షించేందుకే కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు అని అది ఇప్పుడు దేశానికే దిక్సూచిగా మారిందన్నారు. కొత్తగా ఏర్పడ్డ తెలంగాణా రాష్ట్రంలో తొమ్మిదేళ్లుగా కట్టడిలో ఉన్నందునే పారిశ్రామిక వేత్తలు ముందుకు వచ్చి 50 వేల పరిశ్రమలు నెలకొల్పారన్నారు.ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచనను పోలీస్ శాఖా అమలు పరుస్తునందునే తెలంగాణా పోలీస్ అద్భుత విజయాలు నమోదు చేసుకుందన్నారు.

ఒకప్పుడు పల్లెల్లో అసాంఘిక శక్తుల కార్యాకలాపాల వల్ల పల్లెలు అభివృద్ధికి నోచుకోలేదు మరియు పల్లెల్లో రోడ్లు కమ్యూనికేషన్ ఎ లేక ఏదైన నేరం జరితే పోలీసులు ఆలస్యంగా వచ్చేవారు. నేడు ప్రభుత్వం ఏర్పరిచిన డయల్ 100 బ్లూ కోర్టు ద్వారా సత్వరమే ఎ స్పందించి సమస్య పరిష్కరానికి కృషి చేస్తున్నారు. ఒకప్పుడు పల్లెల్లో గ్రామాల్లో సమాచార వ్యవస్థ లేకుండేది తెలంగాణ రాకముందు 2014 సంవత్సరాని కంటే ముందు ఫ్రెండ్లీ పోలీసింగ్ ఉండేది కాదు. ఫ్రెండ్లీ పోలీసింగ్ వల్ల నేడు సత్వర స్నేహపూర్తి వాతావరణంలో సమస్యలు పరిష్కారము అవుతున్నాయి.

బందోబస్తు డ్యూటీలో ఉండే మహిళా సిబ్బంది అసౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకొని మొబైల్స్ టైలెట్స్ అందుబాటులోకి తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్, జిల్లా పరిషత్ చైర్మెన్ బండ నరేందర్‌రెడ్డి, నల్లగొండ, దేవరకొండ, మిర్యాలగూడ, తుంగతుర్తి, నకరేకల్, నాగార్జునసాగర్, శాసనసభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి, రవీందర్ కుమార్ నాయక్, నల్లబోతు భాస్కరరావు, గాదరి కిషోర్‌కుమార్, చిరుమర్తి లింగయ్య, నోముల భగత్, జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి, జిల్లా ఎస్పీ కే.అపూర్వరావు, అడిషనల్ ఎస్పీ ప్రసాదరావు, ట్రైకార్ చైర్మన్ రామచంద్రనాయక్, జడ్పీ వైస్ చైర్మన్ పెద్దలు, జిల్లా గ్రంధాలయ చైర్మన్ రేగట్టే మల్లికార్జున్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, డీఎస్పీలు, సిఐలు, ఎస్ఐలు, వివిధ మండలాల ప్రజాప్రతినిధులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సంస్కరణలు మార్పులు గమనించాలన్నారు. మనందరికీ స్వేచ్ఛనిచ్చింది తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాతనేనని , 9 సంవత్సరాలు పూర్తి చేసుకుని 10వ సంవత్సరంలో తెలంగాణ అడిగిడుతున్న శుభ సందర్భంగా అన్ని శాఖలు సాధించిన ప్రగతిని ప్రజలకు తెలియజేసేలా సీఎం కేసీఆర్ ఈ దశాబ్ది ఉత్సవాలను ప్రారంభించారని తెలిపారు. తెలంగాణ రాగానే మొట్టమొదటిగా పోలీస్‌శాఖపై ప్రత్యేక దృష్టి సారించి బలోపేతం చేసి శాంతి భద్రతలను అదుపు చేశారని, పోలీస్ శాఖ సేవలు గ్రామస్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు సమస్యలపై ఫిర్యాదు చేసిన వెంటనే పరిష్కరానికి కృషి చేస్తున్నారన్నారు. పోలీసు సంక్షేమానికి ఏ అవసరమైన అయినా ఉపయోగించుకోవడానికి నా సొంత నిధుల నుండి రూ.50 లక్షల నిధులు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. గంజాయిని అరికట్టడంలో మన జిల్లా పోలీసులు ప్రత్యేక కృషి చేశారని, జిల్లా పోలీసులు బాధ్యతలను చక్కగా నిర్వహిస్తున్నందున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా పరిషత్ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక శాంతిభద్రతలను ప్రాముఖ్యతనిచ్చినందునే పరిశ్రమలు, ఐటీ కంపెనీలు మొదలగునవి రాష్ట్రానికి రావడం జరిగిందని తెలిపారు. జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను 21 రోజుల పాటు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఆ ఉత్సవాలలో భాగంగా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో సురక్ష దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. జిల్లా ఎస్పీ అపూర్వరావు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం శాంతిభద్రతలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చి బడ్జెట్ కేటాయిస్తున్నారన్నారు. నల్లగొండ జిల్లాకు 40 పెట్రోలింగ్ వాహనాలు, 100కు పైగా పెట్రోలింగ్ బైకులు, కంప్యూటర్లు, ట్యాబ్‌లు, కమ్యూనికేషన్ ఎక్విప్మెంట్ కేటాయించడం వల్లనే డయల్ 100 కాల్ రాగానే ఏడు నిమిషాల వ్యవధిలో పోలీసులు అక్కడికి చేరుకొని ఆ సమస్యను పరిష్కారాన్ని కృషి చేస్తున్నారని తెలిపారు. ఏ మారుమూల గ్రామంలోని ప్రజలకైన పోలీసు సేవలందిస్తున్నామని, తెలంగాణ స్టేట్ పోలీస్ ఆధ్వర్యంలో ఇంటిగ్రేటెడ్ కమాండ్ సెంటర్ ద్వారా 775 లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్లు ఉంటే అన్నింటినీ కమండ్ కంట్రోల్ పరిధిలోనే పనిచేస్తున్నాయన్నారు. అనంతరం పోలీస్ పరేడ్ గ్రౌండ్లో ఏర్పాటు చేసిన ఓపెన్ హౌస్ కార్యక్రమంలో బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్, ఫింగర్ ప్రింట్,క్లూస్ టీమ్, షి టీమ్, డయల్ 100 ల పని తీరుపైన అవగాహన కల్పించారు. మున్సిపల్ చైర్మెన్ సైదిరెడ్డి, ప్రొబేషనరీ ఐపీఎస్ శేషాద్రినిరెడ్డి, అడిషనల్ కలెక్టర్ భాస్కర్‌రావు, అడిషనల్ ఎస్పీ కేఆర్కే.ప్రసాదరావు,12 వ బెటాలియన్ అడిషనల్ కమాండెంట్ రామకృష్ణ, డిఎస్పీ లు నరసింహ రెడ్డి, వెంకటగిరి, నాగేశ్వర రావు, రమేష్, సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు జయరాజు, సిబ్బంది, పట్టణ కౌనిలర్స్, యువకులు, విద్యార్థులు తదితరులు పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొన్నారు.

12వ బెటాలియన్‌లో...

పట్టణ పరిధిలోని అన్నెపర్తిలో ఉన్న 12వ బెటాలియన్‌లో సురక్ష దివస్ సందర్భంగా కమాండెంట్ ఎస్. వి. సాంబయ్య ఆధ్వర్యంలో స్కూల్ చిల్డ్రన్స్ కి ఓపెన్ హౌస్ నిర్వహించి బెటాలియన్ లో ఉన్న అధునాతన ఆయుధాల గురించి అవగాహన కల్పించారు. ప్రొజెక్టర్ స్క్రీన్ పై బెటాలియన్ సిబ్బంది గత పది సవత్సరాలుగా సొసైటీ కి చేసిన సేవను విడియో రూపం లో చూపించచారు. అదనపు కమాండెంట్ బి.రామకృష్ణ మాట్లాడుతూ పోలీసులు సమాజంలో ప్రజలతో కలిసి మెలిసి ఉండే తీరు, వెపన్స్ పని తీరు గురించి పిల్లలకు వివరించారు. కార్యక్రమంలో సహాయక కమాండెంట్ ఏ. తిరుపతి, టి. వెంకన్న, ఎమ్.రాజు, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.



వైభవంగా సురక్షా దినోత్సవ ర్యాలీ

- ఎస్పీ సారథ్యంలో ర్యాలీతో సంబురాలు

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సురక్షా దినోత్సవం సందర్భంగా జిల్లా ఎస్పీ కే.అపూర్వరావు అధ్వర్యంలో సురక్ష దివస్ ర్యాలీని వైభవంగా నిర్వహించారు. ఆదివారం జిల్లా పోలీస్ కార్యాలయం నుండి పోలీస్ వాహన ర్యాలీని జడ్పీ చైర్మెన్ బండా నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, కలెక్టర్ టీ.వినయ్ కృష్ణారెడ్డితో కలిసి ఎస్పీ జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నుండి ప్రారంభమై వివేకానంద విగ్రహం మీదుగా క్లాక్ టవర్ సెంటర్ వరకు క్రమశిక్షణతో చేరుకుంది. పోలీసుల ద్విచక్ర వాహానాలతో పాటు పెట్రో కార్స్ పోలీసు శాఖ నిర్వహించిన ర్యాలీ ఆకట్టుకుంది. పోలీస్ కళాజాత ఆధ్వర్యంలో షీటీమ్, పోలీసుల పనితీరుపై పాటల రూపంలో వినిపించారు. బాంబులు కాల్చుతూ, ర్యాలీ పొడవునా పూల వర్షం కురిపించారు. ర్యాలీలో దాదాపు 1000 మంది సిబ్బంది, అధికారులు పాల్గొని క్రమశిక్షణతో నిర్వహించారు. ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పోలీస్‌శాఖలో చేపట్టిన

మందులపై జీఎస్టీ తగ్గించాలి

- నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి
- మెడికల్ రిప్రజెంటేటివ్ మహాసభలో ఐలయ్య



నవతెలంగాణ-నల్లగొండ

కేంద్ర ప్రభుత్వం పేదలకు వైద్యం అందుబాటులో లేకుండా చేస్తూ మందులపై విధించిన జీఎస్టీని రద్దు చేయాలని తెలంగాణ మెడికల్ సేల్స్ రిప్రజెంటేటివ్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఐలయ్య డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని దొడ్డి కొమురయ్య భవన్‌లో తెలంగాణ మెడికల్ అండ్ సేల్స్ రిప్రెజెంటేటివ్ యూనియన్ (టీఎంఎస్ఆర్‌యూ) ఉమ్మడి నల్లగొండ జిల్లా జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న అనేక చట్టాలను మార్పులు చేస్తూ నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకొచ్చిందని, వెంటనే వాటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 8 గంటల పని విధానం 12 గంటలకు పెంచి కార్పొరేట్లకు అనుకూలంగా వ్యవహరిస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలపై కార్మిక వర్గం పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, అక్రమ తొలగింపులు అరికట్టాలని, పేదలకు విద్యా, వైద్యం అందించాలని జరిగే పోరాటాలలో మెడికల్ రీప్రజెంటేటీస్ పాల్గొనాలని పిలుపునిచ్చారు.

అనంతరం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోటా సుధాకర్, రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు సోమ స్వామి ఆధ్వర్యంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా సబ్ యూనిట్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా చెరుపల్లి నిరంజన్, ప్రధాన కార్యదర్శిగా రవి రావుల, కోశాధికారిగా పోలా రమేష్, కార్యవర్గ సభ్యులుగా మహేష్, అనిల్, జీవన్, జీ.నరేష్, మరో 18 మంది కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.







నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై చర్యలు తీసుకోవాలి

- సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు వేములకొండ పుల్లయ్య

నవతెలంగాణ -తిరుమలగిరిసాగర్



మహారాష్ట్ర, కర్ణాటక నుంచి వచ్చిన నకిలీ పత్తి విత్తనాలను విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు వేములకొండ పుల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని రాజవరం గ్రామంలో సీపీఐ(ఎం) గ్రామశాఖ ఆధ్వర్యంలో రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా రైతులు పత్తి పంటను నమ్ముకుని ఆధారపడి జీవిస్తున్నారన్నారు. గత సంవత్సర కాలంలో 80 శాతం నాసిరకం పత్తి విత్తనాలను రైతులకు ఇవ్వడం వలన రైతులు పూర్తిస్థాయిగా నష్టపోయారని తెలిపారు. ఒక ఎకరానికి 12 నుంచి 15 కింటాల పత్తి రావాల్సి ఉండగా గత ఏడాది పత్తి ఎకరానికి మూడు కింటాలే దిగుబడి వచ్చిందని చెప్పారు. ఈ సంవత్సరం కల్తీ పత్తి విత్తనాలు అమ్ముతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, నాణ్యమైన పత్తి విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేకల సైదులు, పిల్లి వెంకన్న, పిట్టల శంకరయ్య, ఎం. సీనయ్య, బుర్రి మధు, మేకల చిన్నయిద్దయ్య, పెంటబోయిన వెంకటేశ్వర్లు, దండం దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

నల్లమిట్ట లిఫ్ట్ ఇరిగేషన్ మరమ్మతులు చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు అవుతా సైదులు

నవతెలంగాణ-అడవిదేవులపల్లి



అడవిదేవులపల్లి మండలం నల్లమిట్ట తండాలో ఉన్న దత్తాత్రేయ లిఫ్ట్ ఇరిగేషన్ సుమారు రెండున్నర సంవత్సరాలు దాటిన మరమ్మత్తులు చేయకుండా పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, తక్షణమే మరమ్మత్తులు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు అవుతా సైదులు డిమాండ్ చేశారు. నల్లమిట్ట తండాలోని లిఫ్టును, లిఫ్టు పరిధిలోని భూములను సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ లిఫ్టు పరిధిలో 332 ఎకరాలు ఉన్నాయని, రెండు గ్రామ పంచాయతీల పరిధిలో ఉన్న రైతులు ఈ లిఫ్ట్ కింద ఉన్నారని, సుమారు రెండున్నర సంవత్సరాల నుంచి లిఫ్ట్ చెడిపోయిన అధికారులు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం వలన ఈ గ్రామాల్లోని పేద రైతులు వలసలు వెళ్లి బ్రతుకుతున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. తక్షణమే ఈ లిఫ్టులని మరమ్మత్తులు చేపట్టి రైతులను ఆదుకోవాలని, ఈ కాలంలో పంటలు పండక వలసలు వెళ్లిన రైతులందరికీ ఎకరానికి లక్ష రూపాయలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి జటంగి సైదులు, సీపీఐ(ఎం) నాయకులు కొర్ర శివనాయక్, రామావత్ హనుమంతు, రాంబాబు, మధు, సాంబయ్య, కోటయ్య, కాశయ్య, లక్ష్మణ్ నాయక్, దర్గ, బాబు, తదితరులు పాల్గొన్నారు.

మేరావత్ బాబియా మృతి పార్టీకి తీరనిలోటు

నవతెలంగాణ-తిరుమలగిరిసాగర్

మేరావత్ బాబియా మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ కర్నాటి లింగారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని నాయకుని తండకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త మేరావత్ బాబియా హార్ట్ ఎటాక్‌తో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకొని ఆయన బాబియా మృతదేహాన్ని పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబాని ఓదార్చి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమావత్ కృష్ణ నాయక్, యువజన కాంగ్రెస్ నియోజక వర్గ ఉపాధ్యక్షులు మేరావత్ మునినాయక్,బిచ్యాలు, జరుపుల శౌరినాయక్, సపావత్ హచ్చునాయక్, సైదా నాయక్, బాలునాయక్, స్వామినాయక్, మోతినాయక్, సూరనాయక్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్రగాయాలు

నవతెలంగాణ-నాగార్జునసాగర్

ద్విచక్ర వాహనం అదుపు తప్పి ముగ్గురికి తీవ్ర గాయాలైన ఘటన ఆదివారం నాగార్జునసాగర్‌లో జరిగింది. స్థానికుల వివరాల ప్రకారం.. ఆంధ్ర రాష్ట్రం మాచర్ల మండలం రెంటచింతల గ్రామానికి చెందిన రామయ్య, శ్రీకాంత్, సాయి రోజువారీ పని నిమిత్తం తిరుమలగిరి సాగర్ మండలం నెల్లికలు గ్రామంలో పని ముగించుకుని మాచర్లకు తిరుగు ప్రయాణంలో నాగార్జునసాగర్ హిల్ కాలనీ బుద్ధవనం వద్దకు రాగానే ద్విచక్ర వాహనం అదుపు తప్పి పడిపోవడంరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు వెంటనే 108 కు సమాచారం అందించారు. వెంటనే 108 ఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను స్థానిక కమల నెహ్రూ దావఖానకు తరలించారు.

అంగరంగ వైభవంగా శివలింగ ప్రతిష్ఠాపన

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండలం యరగండ్లపల్లి గ్రామంలో ఆదివారం గౌడ సంఘం ఆధ్వర్యంలో స్థానిక కంఠమహేశ్వర స్వామి ఆలయం వద్ద శివలింగ ప్రతిష్టాపన కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి యజ్ఞ, యాగాలు చేపట్టారు. తదనంతరం ఆడపడుచులతో బోనాల కార్యక్రమం నిర్వహించి స్వామివారికి నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో కుక్కడపు యాదయ్యగౌడ్, కుక్కడుపు రాములుగౌడ్, కుక్కడపు ముత్యాలుగౌడ్, జమ్ముల వెంకటేష్‌గౌడ్, ముద్దం పెద్ద శ్రీనుగౌడ్, ముద్దం చిన్న శ్రీనుగౌడ్, ఐతగోని అంజిగౌడ్, గౌడ సంఘం పెద్దలు, గౌడ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

అనుదినం జనపక్షం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
3
సోమవారం 05 జూన్ 2023



సురక్ష దినోత్సవ ర్యాలీని విజయవంతం చేయండి

నవతెలంగాణ-తుంగతుర్తి

రాత్రనక... పగలనక ప్రజల సేవకై కష్టపడి పనిచేసే పోలీసులు శాంతిభద్రతల పరిరక్షణలో వారి ప్రాణాలను సైతం పణంగా పెట్టి ఎన్నో త్యాగాలు చేస్తున్నారని ఎస్సై డానియల్‌కుమార్ అన్నారు.తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం సూర్యాపేట జిల్లాకేంద్రంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలీస్‌రన్‌లో పాల్గొనడానికి మండలకేంద్రం నుంచి యువకులను తరలించి మాట్లాడారు.ఈ మేరకు శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులు చేస్తున్న కృషిని స్నేహపూర్వక విధానాలను ప్రజలకు వివరించేందుకు పలు కార్యక్రమాలు కొనసాగుతున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రామకోటి, సుధాకర్, సతీష్, సైదులు ,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



రేషన్‌డీలర్ల సమావేశం

నవతెలంగాణ-నేరేడుచర్ల

రేషన్ డీలర్ల హక్కుల సాధనకై తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల జాయింట్ యాక్షన్ నేరేడుచర్ల మండల కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకోవడం మండల వ్యాప్తంగా ఉన్న రేషన్ డీలర్లు రేషన్ షాపులు బంద్ చేసి స్వచ్ఛందంగా సమ్మెలో పాల్గొనాలని, ప్రజలు,అధికారులు సహకరించాలని,ప్రభుత్వం వెంటనే స్పందించి రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కరణం పాండయ్య, ఉపాధ్యక్షులు షేక్ అబ్బాస్, చింతమల్ల సైదులు,గెల్లి లక్ష్మీనారాయణ,బుడిగ వెంకటేశ్వర్లు, సోమిరెడ్డి, ఎల్లయ్య, శ్రీనివాస్‌రెడ్డి, పెద్దపంగ రాంకుమార్, టి.శ్రీకాంత్, కొమరాజు నరేష్, మడ్డి నరేష్,జానీ, గణేష్,దామెర కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.



భౌతికాయానికి నివాళులు

నవతెలంగాణ-చివ్వెంల

మండలంలోని ఐలాపురం గ్రామ పంచాయతీ గుర్రంతండా వాస్తవ్యులు దారోజు సందీప్ రోడ్డు ప్రమాదంలో మరణించారు.వారి స్వస్థలం గుర్రంతండాలో పార్థివ దేహానికి ఐలాపురం సర్పంచ్ బోడపట్ల సునీత శ్రీను పూలమాలలేసి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి కుటుంబానికి రూ.5 వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మోహన్‌రెడ్డి,నాగరాజు,కృష్ణ,సైదులు,నవీన్, సైదులు,కళ్యాణ్, శ్రీకాంత్,అనిల్,పవన్,డి.మహేష్,నరేష్ తదితరులు పాల్గొన్నారు.



పలువురికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట మండలంలోని వివిధ గ్రామాలలో మృతి చెందిన వారి భౌతికకాయంపై ఆదివారం మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం పూలమాలలేసి నివాళులర్పించారు.మండలంలోని దుబ్బాక గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు కంబాలపల్లి యాదయ్య, మునిపంపుల గ్రామానికి చెందిన చెరుకు లక్ష్మమ్మ అనారోగ్యంతో మరణించగా కక్కిరేణి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పిట్ట రామ్‌రెడ్డి తల్లి అనారోగ్యం మృతి చెందడంతో మరి భౌతికకాయంపై మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం పూలమాలలేసి నివాళులర్పించారు.నివాళులర్పించిన వారిలో బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు గంగుల వెంకటరాజారెడ్డి, రచ్చ లక్ష్మణ్, అక్రమ్, మాదూరి రామచంద్రారావు, రచ్చ రమేష్, వీరమల్లు, పిట్ట సంతోష్‌రెడ్డి, రవియాదవ్ తదితరులు ఉన్నారు.



ఘనంగా సుదర్శన హోమం

నవతెలంగాణ-చివ్వెంల

మండలంలోని ఉండ్రుగొండ గ్రామంలో ఆదివారం కొండలలో కొలువైన శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో జ్యేష్ఠమాసపౌర్ణమి సందర్భంగా శ్రీసుదర్శనహోమం శ్రీమాన్‌కిరణ్ ఆచార్యులు, ఆలయపూజారి శ్రీమాన్ కృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా,శాస్త్రోక్తంగా జరిగాయి.భక్తులు అధికసంఖ్యలో రోహిణికార్తె ఎండలను కూడా తట్టుకొని పాల్గొని శ్రీస్వామివారి తీర్థప్రసాదాలు తీసుకొని తరించారు.సుమారు 100మందికి అన్నప్రసాదవితరణ జరిగింది.ఈనెల 17/6/2023 జరిగే జ్యేష్టాభిషేకానికి అధికసంఖ్యలో పాల్గొనాలని భక్తులను ఆలయకమిటీ సభ్యులు కోరారు.

రైల్వే ప్రమాదాలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

ఒడిశాలో జరిగిన ఘోర రైల్వే ప్రమాదంలో మృతి చెందిన వారికి ఆదివారం దక్షిణ మధ్య రైల్వే బోర్డు యూఆర్‌సీసీ మెంబర్ ఎరగాని నాగన్నగౌడ్ ఆధ్వర్యంలో మౌనం పాటించి వారి ఆత్మకు శాంతి కలగాలని కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి రైల్వే ప్రమాదాలు పునరావృతం కాకుండా రైల్వే నిపుణులతో కమిటీని వేసి పటిష్టమైనటువంటి చర్యలు తీసుకోవాలన్నారు. మనదేశంలోనే కాకుండా ఇతర దేశాలలో కూడా రైల్వేల ప్రమాదాల నివారణకు ఆయా ప్రభుత్వ వారు తీసుకుంటున్న రక్షణ చర్యలను పరిశీలించి అధ్యయనం చేయటానికి భారతదేశం నుండి రైల్వే బృందాన్ని పంపించి పరిశీలించి ఆయా దేశాలలో అమలు చేస్తున్న రక్షణ చర్యలను పాటించాలన్నారు. మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియాను మరింతగా పెంచి ఆ కుటుంబంలో ఒకరికి ఉద్యోగాన్ని అవకాశాన్నికల్పించాలని తెలిపారు. రైల్వే గాయపడిన వారికి పెద్ద సంఖ్యలో రక్తదానం చేయడానికి వచ్చిన వారందరికీ ఆయన ఈ సందర్భంగా ప్రత్యేకంగా ధన్యవాదాలు



తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వాచి మంచి గిరిబాబు, జక్కుల మల్లయ్య, చింతకాయల రాము, వల్లపు దాసు, కృష్ణ, వీరబాబు, కస్తాల సైదులు, రాములు, పెద్దబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయసమ్మేళనం



నవతెలంగాణ-కోదాడరూరల్

మండల పరిధిలోని గణపవరం గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్ హైస్కూల్‌లో 92-97 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. దాదాపుగా 26సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థులు కలిసి ఈ సమ్మేళనంలో పాల్గొని వివిధ హోదాల్లో పనిచేస్తున్న అలనాటి మధుర క్షణాలను గుర్తు చేసుకుంటూ ఎంతో ఆప్యాయంగా పలకరించుకున్నారు. చదువుకున్న బడిలో కలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని ఇట్లాంటి సమ్మేళనం ద్వారా విద్యార్థి దశలో దూరమైన జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ కార్యక్రమం నిర్వహించారు. ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రసాదరావు లక్ష్మీనారాయణ, విద్యార్థులు మౌలానా, భూపతిరెడ్డి, నాగిరెడ్డి, సాగర్‌రెడ్డి, చిలుకూరు ఎంపీపీ ప్రశాంతి, అంజమ్మ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా మందుల సామేలు

నవతెలంగాణ-అర్వపల్లి

తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి ముఖ్యమంత్రి కేసీఆర్ కేటీఆర్ ఆదేశానుసారం నడుస్తూ వచ్చే ఎన్నికల్లో తుంగతుర్తి పార్టీ నియోజకవర్గ అభ్యర్థిగా బీఆర్ఎస్ అభ్యర్థిగా తనకే వస్తుందని మందులు సామేలు అన్నారు.మండలంలోని కోడూరు గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు తనతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.రానున్న ఎన్నికల్లో తనకే టికెట్ వస్తుందని నియోజకవర్గంలో సొంత బిడ్డగా తనకు గెలిపించి తీరుతారని తాను పూర్తి మెజార్టీతో గెలుస్తున్న గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు.14 ఏండ్ల నుండి తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించానన్నారు.తుంగతుర్తి నియోజకవర్గ మొదటిసారి అభ్యర్థిగా బరిలో నిలువగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశానుసారం టికెట్ వదులుకున్నానని రెండవసారి కేటీఆర్ ఆదేశానుసారం బరిలో నుండి తప్పుకున్నానని అన్నారు. ఈసారి టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా టికెట్టనకు వస్తుందని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని అన్నారు. గతంలో బరిలో నిలిచిన అభ్యర్థులు కంటే పూర్తి మెజార్టీతో గెలిపిస్తానని ధీమా వ్యక్తం చేశారు.తెలంగాణ ఉద్యమంలో పని చేసిన తనకు ప్రజల తన గెలిపించి తీరుతానని ఆశాభావం వ్యక్తం చేశారు.పార్టీ నాయకులు ప్రస్తుతం ఉన్న



నాయకులతో సర్వే నిర్వహించి టికెట్ అందజేసిన తనకు ఓకేనన్నారు.తప్పకుండా తుంగతుర్తి అభ్యర్థిగా స్థానిక నాయకునిగా తనకే టికెట్ వస్తుందని ప్రజలందరూ తన వైపే ఉన్నారన్నారు.ఈ కార్యక్రమంలో చంచల శ్రీనివాస్, బోర్ర వెంకన్న, కృష్ణమూర్తి, సోమయ్య, అవులయ్య, శ్రీనివాస్, రాములు, వెంకన్న, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

సుమన్ యువసేన ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ



నవతెలంగాణ-సూర్యాపేట

దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రెండవరోజు ఆదివారం జిల్లాకేంద్రంలోని కొత్తబస్టాండ్ నుండి పాత మార్కెట్ వరకు సురక్ష దినోత్సవాన్ని పురస్కరించుకొని పోలీసులు పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించారు.మండుటెండలో సైతం ఈ ర్యాలీలో పాల్గొన్న వారికి ఉపశమనం కోసం సుమన్ యువసేన ఆధ్వర్యంలో సుమారు 3000 మందికి మజ్జిగ చల్లని మంచినీటిని పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సుమన్ యువసేన జిల్లా అధ్యక్షులు గుండా వెంకన్న మాట్లాడుతూ ఏడేండ్లుగా సుమన్ యువసేన ఆధ్వర్యంలో కోర్టు చౌరస్తా వద్ద చలివేంద్రం ఏర్పాటు చేసి బాటసారుల దాహార్తిని తీర్చుటకు మజ్జిగ మంచినీరు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. సురక్ష దినోత్సవాన్ని పురస్కరించుకొని ర్యాలీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి గాంధీ చౌరస్తా వద్ద మంచినీరు మజ్జిగ పంపిణీ చేసినట్లు తెలిపారు.తెలంగాణ దశాబ్ది వేడుకల్లో సుమన్ యువసేన సైతం సామాజిక సేవా కార్యక్రమంలో పాల్గొనడం గర్వంగా ఉందన్నారు.సూర్యాపేటలో ఏ మంచి కార్యక్రమం నిర్వహించిన మా వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సుమన్ యువసేనసభ్యులు గోపారపు రాజు బొల్లం సురేష్ ,గుడిపాటి రమేష్,పబ్బా ప్రకాష్,చందా రాజశేఖర్, యాట సతీష్, కర్నాటి రంగయ్య, మొరిశెట్టి రాము తదితరులు పాల్గొన్నారు.

ఆశాలకు ఎగ్జామ్ పెట్టే విధానాన్ని ఉపసంహరించుకోవాలి

నవతెలంగాణ-సూర్యాపేట

తెలంగాణ రాష్ట్రంలో మైదాన, గిరిజన ప్రాంతాల్లో పని చేస్తున్న ఆశావర్కర్లకు ఎగ్జామ్ పెట్టి ఉత్తీర్ణులైన వారికి సర్టిఫికెట్ ఇస్తామని చెప్పడాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు ఆదివారం ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.గత 18 ఏండ్లుగా ప్రభుత్వం నిర్వహించే ప్రతి కార్యక్రమంలో పాల్గొని పనిచేస్తున్న ఆశావర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనమివ్వకుండా ఎంతో అనుభవం గడించిన ఆశావర్కర్లకు ప్రత్యేక పరీక్షలు ఎందుకని ఆయన ప్రశ్నించారు.ప్రభుత్వం నిర్వహించిన అనేక ట్రైనింగ్‌లు పొంది అనేక



జబ్బులు గుర్తించి ప్రభుత్వం అందజేసే మందులు పంపిణీ,గర్భిణీ స్త్రీలకు సలహాలు, సూచనలు ఇవ్వడం, కరోనా కాలంలో కష్టపడి పనిచేసిన ఆశావర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనాలు రూ.18 వేలివ్వాలని కోరారు.కరోనా రిస్క్ అలవెన్స్ కేంద్రం నుండి వచ్చే 16నెలలు వెంటనే ఇవ్వాలని పేర్కొన్నారు.వారికి పనిభారం తగ్గించాలని ,32 రకాల రిజిస్ట్రార్‌ను రాష్ట్ర ప్రభుత్వం అందజేయాలని, క్వాలిటీతో కూడిన 5ఏండ్ల యూనిఫాం ఇవ్వాలని, జిల్లా ఆస్పత్రుల్లో వారికి రెస్ట్ రూం ఇవ్వాలని, ప్రతినెలా పారితోషికం ఇవ్వాలనికోరారు.

కొట్లాడి సాధించుకున్న తెలంగాణను కాపాడుకుందాం

నవతెలంగాణ-చివ్వెంల

ఎంతోమంది విద్యార్థుల ఆత్మబలిదానాలు, పోరాటాలతో సాధించుకున్న తెలంగాణరాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని తెలంగాణ జనసమితి మండలఅధ్యక్షుడు సుమన్‌నాయక్ అన్నారు.సూర్యాపేటలో నిర్వహిస్తున్న తెలంగాణ జనసమితి రాష్ట్ర మూడో ప్లీనరీ సందర్భంగా మండలంలో బైక్‌ర్యాలీని ప్రారంభించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మండలనాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.





ఆధిత్య ఎన్‌క్లేవ్ బ్రోచర్ ప్రారంభం

నవతెలంగాణ-కోదాడరూరల్

మండలపరిధిలోని గుడిబండ గ్రామ శివారులో నూతనంగా ఏర్పాటు చేసిన ఆదిత్య ఎన్‌క్లేవ్ వెంచర్‌కు సంబంధించిన బ్రోచెర్‌ను ఎంపీపీ చింతా కవిత రాధారెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు సాదినేని అప్పారావు మాట్లాడుతూ డీటీసీపీ అప్రూవ్డ్ ప్లాట్లను సరసమైన ధరలకు విక్రయిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం గ్రామ సర్పంచ్ లంకెల అలివేలు మంగమ్మను ఎంపీపీ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ స్వామి నాయక్, బీఆర్ఎస్ నాయకులు కాటంరెడ్డి ప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సెమినార్‌ను జయప్రదం చేయండి

నవతెలంగాణ-కోదాడరూరల్

హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈనెల 6న నిర్వహించే వానాకాలం వ్యవసాయంపై సాగు అనే అంశంపై జరిగే సెమినార్‌ను జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని సుందరయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సెమినార్‌కు ప్రముఖ ఆర్థికవేత్త ప్రొఫెసర్ ప్రభాత్ పట్నాయక్, ఏఐకేఎస్ సెక్రటరీ డాక్టర్ విజూ కృష్ణన్, డాక్టర్ దేవీప్రసాద్ జువ్వాడి, ప్రొఫెసర్ అల్దాఫ్ జానయ్య, ఏఐకేఎస్ సీనియర్ నాయకులు సారంపల్లి మల్లారెడ్డి పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజాతంత్ర వాదులు, రైతు సంఘం నాయకులు, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జుట్టుకొండ బసవయ్య, పట్టణ కార్యదర్శి ముత్యాలు, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తు గడువు పది రోజులు పొడిగించాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

నిరుపేదలకు ఇండ్ల స్థలాలు పంపిణీ కోసం దరఖాస్తు గడువు పది రోజులు పొడిగించాలని పీఏసీఎస్ డైరెక్టర్ ఓరుగంటి శ్రీనివాస్‌రెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. గత రెండు రోజుల క్రితం ఎంఆర్ఓ ఉత్తర్వులని గ్రామపంచాయతీ నోటీసు బోర్డు మీద ఏర్పాటు చేశారని తెలిపారు. గుడిబండ గ్రామంలో ఉన్న ఖాళీ స్థలం నందు అర్హులైన నిరుపేదలకి ఇళ్ల స్థలాలు పంపిణీ కోసం దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. కాని అసలే పేదలు నిరక్షరాశులు వారందరికీ సరైన సమయంలో ఈ సమాచారం తెలియక చాలామంది దరఖాస్తు చేసుకోలేదని తెలిపారు. ఇచ్చిన సమయం సరిపోనందున సుమారుగా ఒక పది రోజులు సమయం ఇవ్వవలసిందిగా ఎమ్మార్వో, ఆర్డీవో అధికారులను కోరారు.

గ్రామపంచాయతీ ఎన్ఎంఆర్ అకస్మిక మృతి

నవతెలంగాణ-చిలుకూరు

గ్రామపంచాయతీ ఎన్ఎంఆర్ ఆకస్మిక మృతి చెందిన సంఘటన ఆదివారం జరిగింది. మృతుడు భార్య రాధా తెలిపిన వివరాల ప్రకారం..చిలుకూరు మండల కేంద్రానికి చెందిన మాదాస్ పెద్ద ముత్యాలు(46) చిలుకూరు గ్రామపంచాయతీలో ఎన్ఎంఆర్ వాటర్ పంప్ ఆపరేటర్‌గా గత 15 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నాడు. ఆదివారం విధి నిర్వహణలో భాగంగానే మధ్యాహ్నం 2 గంటల సమయంలో బీపీ రేస్ కావడంతో ఒకసారిగా కుప్పకూలిపోయాడు. హాస్పిటల్‌కి తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందాడు. మృతుడికి ఇద్దరు కుమారులు ఉన్నారు. మాదాసు పెద్ద ముత్యాలు మృతి చెందడంతో చిలుకూరు గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. గ్రామపంచాయతీలో ఆపరేటర్‌గా ప్రజలకు ఎక్కువ సమయంలో చేరువ కావడంతో ప్రజల అర్థనాదాలందినాయి. మంచికి మారుపేరు ముత్యాలని ప్రతి ఒక్కరు కన్నీటి పర్యంతమయ్యారు.



ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలి

నవతెలంగాణ-చివ్వెంల

ప్లాస్టిక్ వాడకం వలన పర్యావరణంలో అనేక నష్టాలు ,మార్పులు ఉంటాయని ఎన్‌సీసీ విద్యార్థిని జ్ఞానదీప్తి అన్నారు.ఆదివారం మండలపరిధిలోని పిల్లలజెగ్గుతండాకు చెందిన జ్ఞానదీప్తి తమ పాఠశాలలో ఎన్‌సీసీ కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ వాడకంపై పిల్లలజెగ్గుతండాలో ఆమె అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.పర్యావరణంలో ప్లాస్టిక్ వినియోగించడం వల్ల చాలా నష్టాలు వాటిల్లుతాయన్నారు.స్థానికంగా ప్లాస్టిక్‌ను వాడకంతో,వాడిన ప్లాస్టిక్‌ను చెరువులలో గ్రామాలలో పడేయడం వలన జరిగే నష్టాలను, వాతావరణంలో మార్పులు వస్తాయన్నారు.ప్లాస్టిక్‌ను ఎక్కువ వాడడం వలన పర్యావరణంలోని ఓజోన్ పొర దెబ్బతిని మానవాళికి నష్టాలు తెచ్చిపెడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ గోపి, సర్పంచ్లు హముడ, పంచాయతీ కార్యదర్శి,సుమన్,బికోజి, అనీల్,రవి, అజాద్,చంటి తదితరులు పాల్గొన్నారు.

దశాబ్ది ఉత్సవాలను నిర్వహించే అర్హత బీఆర్ఎస్‌కు లేదు

నవతెలంగాణ-అర్వపల్లి

దశాబ్ది ఉత్సవాలను నిర్వహించే అర్హత బీఆర్ఎస్‌కు లేదని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు ధరూరి యోగానందాచార్యులు అన్నారు.ఆదివారం మండలకేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.తెలంగాణ ఏర్పాటైన తర్వాత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించిందన్నారు. రైతుల రుణమాఫీ, పేదలకు అందించే డబుల్ బెడ్ రూములు రైతులకు ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు.రైతుబంధు రూపంలో వ్యవసాయ పరికరాలు సబ్సిడీ రూపంలో నేటి వరకు అందించలేదన్నారు.ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు పెట్టి పెడుతున్నారన్నారు.లబ్దిదారుల నుండి కమీషన్లు తీసుకొచ్చి దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్నారని ఆరోపించారు.ఆయన వెంట ఆ పార్టీ నాయకులు ఉన్నారు.

స్వచ్ఛమైన తెలంగాణ కావాలి

- విలువలతో కూడిన విద్యను అందించాలి
- నిరాశలో యువకులు
- హర్యానా గవర్నర్ బండార్ దత్తాత్రేయ

నవతెలంగాణ-భువనగిరి



ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం శుద్ధి చేయబడిన స్వచ్ఛమైన తెలంగాణగా తీర్చిదిద్దాలని, అందుకోసం ఉద్యమకారులు మరోసారి ఉద్యమాలకు సిద్ధం కావాలని హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ పిలుపునిచ్చారు.ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లాలోని భువనగిరిలోని తెలంగాణ గాన కోకిల బెల్లి లలిత ప్రాంగణంలో అలయ్-బలయ్ మాట, ఆట, పాట, ముచ్చట పేరుతో తెలంగాణ ఉద్యమకారుడు జిట్టా బాలకృష్ణ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ భారతదేశంలోనే తెలంగాణ రాష్ట్రం సస్యశ్యామలంగా చేయడానికి కృషి చేయాలన్నారు.సమస్యలను వెలికితీసి యువతకు వివరించి వారిని చైతన్యం చేయాలన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏ ఒక్క వ్యక్తితో రాలేదని అమరవీరుల రక్తంతో ఉద్యమకారుల ఆటపాటతో వచ్చిందన్నారు. సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి సూచనల మేరకు తెలంగాణ ఉద్యమం లో అందరు పాల్పంచుకునేందుకు అలయ్ -బలయ్ కార్యక్రమం చేపట్టామన్నారు.వామపక్షాలు, కాంగ్రెస్ పార్టీలకతీతంగా కదలి వచ్చారన్నారు. తెలంగాణ ఉద్యమం 1950లో ప్రారంభమైందని 1997లో వేదిక ఏర్పడదని 2004లో మలిదశ ఉద్యమం ఏర్పడిందన్నారు. ప్రత్యేక తెలంగాణలో యువతలో ఉద్యోగాలు రాక నిరాశతో ఉన్నారన్నారు.మహిళలు సమాన హక్కులు పొందడం లేదన్నారు.ఆర్థిక స్వావలంబన జరగడం లేదన్నారు.అందరికీ స్వచ్ఛమైన తెలంగాణ ద్వారా తెలంగాణ ఫలాలు అందించాలన్నారు.బడుగు బలహీనవర్గాలకు విలువలతో కూడిన విద్యను అందించాలన్నారు. స్వచ్ఛందసంస్థలు, మేధావులు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు.హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో మాట కంటే పాట బాగా పనిచేసిందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడగానే కెసిఆర్ పాటను ఉద్యోగులగా ఎరవేసి పాటనే బంద్ చేయించారన్నారని విమర్శించారు. ఏరు దాటే దాకా ఓడ మల్లన్న ఏరు దాటిన తర్వాత బోడ మల్లన్న అన్న చందంగా కేసీఆర్ అసలు రూపం బయటపడిందన్నారు.మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్ మాట్లాడుతూ ఉద్యమాలు ధూమ్ దాం కార్యక్రమంతో ప్రజలలో చైతన్యం తీసుకొచ్చిందన్నారు.సాయుధరైతాంగ పోరాటానికు చైతన్యం అందించింది పాటలేనన్నారు.కేసీఆర్ పాలనలో రైతులకు ఎలాంటి మంచి జరగలేదన్నారు. కేసీఆర్ అన్యాయాలపై మరో ఉద్యమానికి సిద్ధం కావాలన్నారు. మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు గాదె ఇన్నయ్య, సీనియర్ పాత్రికేయులు పాశం యాదగిరిలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడడానికి తెలంగాణ ఉద్యమకారులతోపాటు నలుగురు ప్రముఖ మహిళలు తెలంగాణ గాన కోకిల బెల్లి లలిత, కాంగ్రెస్ జాతీయ అధ్యక్షురాలు సోనియాగాంధీ, బీజేపీ కేంద్ర మంత్రి సుష్మా స్వరాజ్, రాజ్యసభ స్పీకర్ మీరా కుమారి పాత్ర ఉందన్నారు.భువనగిరిలో అమరవీరుల చిత్రపటాలతో స్మృతివనాన్ని ఏర్పాటు చేయాలన్నారు.చీమలుపెట్టిన పుట్టలోకి పాములు వచ్చినట్లు తెలంగాణ సబ్బండవర్గాలు నిర్మించిన ఉద్యమంలోకి కేసీఆర్ వచ్చాడన్నారు. దొరల పాలన కొనసాగిస్తున్నాడన్నారు.చలి చీమలు సైతం విష సర్పాన్ని చంపేసిన విషయం కేసీఆర్ మర్చిపోయాడని,కేసీఆర్‌ను గద్దె దించడానికి సబ్బండ వర్గాలు మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టాలన్నారు.రాష్ట్రంలో నరహంతక నయీమ్ మృతి చెందినప్పటికీ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నయీం ఆశయాలను ముందుకు తీసుకుపోతున్నారని తీవ్ర విమర్శలు చేశారు.మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హోంమంత్రి మాధవరెడ్డిని బెదిరించి తెలంగాణ ఉద్యమకారులను చంపేటట్లు చేశాడని ఆరోపించారు.కాంగ్రెస్ అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్, బండ్రు శోభారాణిలు మాట్లాడుతూ స్వరాష్ట్ర ప్రజలు ఆశించిన కలలు కలగానే మిగిలిపోయాయని ఆవేదన వ్యక్తపరిచారు.తెలంగాణ కోసం ఉద్యమం చేశామని కేసీఆర్ నాయకత్వంలో దొరల గడీల తలుపులు తెరిచారని విమర్శించారు.తెలంగాణ సంపదను దోచుకుని దేశంలో తిరుగుతున్నాడన్నారు.అమరవీరుల కుటుంబాలు కూటికి లేక పస్తులు ఉంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజా గాయకుడు ఏపూరి సోమన్నబృందం పాడిన పాటలు అందర్నీ ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో జెడ్పీ ఫ్లోర్‌లీడర్ నగేష్, రాణి రుద్రమదేవి, బట్టు రామచంద్రయ్య, భువనగిరి శ్రీనివాస్, బెల్లి చంద్రశేఖర్, జగన్మోహన్‌రెడ్డి, పోటోళ్ల శ్యామ్‌గౌడ్ పాల్గొన్నారు.

క్రీడాకారులకు ఎల్లప్పుడూ అండగా ఉంటా

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోళి పింగళ్ రెడ్డి

నవతెలంగాణ-బీబీనగర్

మండలంలోని యువతకు క్రీడాకారులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోళి పింగళ్‌రెడ్డి అన్నారు.ఆదివారం మండలంలోని వెంకిర్యాల గ్రామంలోని క్రీడాకారులకు ఎల్ఈడీ లైట్లు ఆయన బహూకరించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వాలీబాల్ క్రీడాకారులు లైట్లు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, విషయం తన దృష్టికి రాగానే క్రీడాకారులకు అండగా ఉండాలని ఉద్దేశంతో లైట్లు బహూకరించానాని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాస్, బాలరాజు, సుమన్, శివ, యువకులు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.



మహిళలహక్కులపై విజ్ఞాన సదస్సు

నవతెలంగాణ-భువనగిరి

పట్టణంలోని సీడీపీఓ కార్యాలయంలో అంగన్వాడీ ఉపాధ్యాయులకు వివిద చట్టాలలో స్త్రీలకు గల హక్కులపై, పారాలీగల్ వాలంటీర్ల విధి విధానాలపై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ పారాలీగల్ వాలంటీర్లుగా సేవలందించి నిరక్షరాస్యులకు, పేదవారికి, అర్హులైన అందరికీ న్యాయ సహాయం న్యాయసేవా సంస్థల ద్వారా అందేలా చేయాలని సూచించారు.ప్రతిఒక్కరూ భాద్యతాయుతంగా రాజ్యాంగబద్ధంగా నడుచుకునేటట్లు చూడాలని తెలిపారు.సీడీపీఓ స్వరాజ్యం,సూపర్‌వైజర్లు, అంగన్వాడీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.తదుపరి న్యాయమూర్తి రైతువేదికలో నిర్వహిస్తున్న వ్యవసాయ న్యాయసలహా కేంద్రాన్ని సందర్శించి, రైతు వేదికలో ఉన్న రైతులకు వ్యయసాయ చట్టాలపై అవగాహన కల్పించారు. రైతులకు ఏర్పాటు చేసిన న్యాయ సహాయకేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అధికారిక షార్ట్ ఫిలిమ్ దర్శకులు,సలహాదారు సాయిప్రసాద్ పాల్గొన్నారు.



రూ.5 వేల ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-ఆలేరురూరల్

మండలంలోని కొల్లూరు గ్రామానికి చెందిన గాజుల యాదగిరి ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి ఆదివారం పరామర్శించారు.5000 రూపాయలు ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు శ్రీపాల్‌రెడ్డి,మాజీ సర్పంచ్ పిల్లలమర్రిశంకరయ్య,మాజీ పాలసెంటర్ చైర్మెన్ గాజులదశరథ,నాయకులు భిక్షపతి,అంజయ్య, చంద్రయ్య రవి,సుధాకర్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



బీసీల సమస్యలు ఆలోచించని కేసీఆర్

- బీసీ జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్

నవతెలంగాణ-భువనగిరి

తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9ఏండ్లు దాటినా నేటి వరకు బీసీల సమస్యలు గుర్తుకు రాకపోవడం బాధాకరమని బీసీ సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్ ఆరోపించారు.ఆదివారం స్థానిక రహదారిబంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు.ఎన్నికలు సమీపిస్తుండడంతో ముఖ్యమంత్రి కేసీఆర్ మరోసారి బీసీలను మోసం చేయడానికి బీసీ కులవృత్తులకు లక్ష రూపాయల రుణమని కపట నాటకం ఆడుతున్నాడని అన్నారు.మరోసారి బీసీలను మోసం చేయడానికి కేసీఆర్ ఒక లక్ష రూపాయల రుణంతో మరోసారి రాష్ట్రంలో బీసీలను మోసం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కొత్త నాటకమాడుతుందన్నారు.బీసీ కుల వృత్తులకు ఒక లక్ష రూపాయలతో ఏ పనిముట్లు రావని తెలిపారు, పది లక్షల రూపాయలతో ప్రతి కుటుంబానికి బీసీబంధు ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు.రాబోయే ఎన్నికల్లో ఏ రాజకీయ పార్టీ అయినా.. బీసీలకు జనాభా దామాషా ప్రకారం సీట్లు ఇస్తారో వారికే తమ మద్దతు ఉంటుందన్నారు.ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కొత్త నర్సింహాస్వామి,నాయకులు మాటూరి బాలరాజు దేవరకొండ నర్సింహాస్వామి పాల్గొన్నారు.



ట్రాన్స్‌పోర్టు కార్మికులు హక్కులను కాపాడుకోవాలి

చౌటుప్పల్: ట్రాన్స్‌పోర్టు కార్మికులు సంఘటితంగా ఉండి హక్కులను కాపాడుకోవాలని ఏఆర్‌టీడబ్ల్యూఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎండి పాషా తెలిపారు.ఆదివారం మండలపరిధిలోని దండు మల్కాపురం గ్రామంలోని మినీగూడ్స్ ఓనర్స్, వర్కర్స్ యూనియన్ జనరల్‌బాడీ సమావేశం జొన్నకంటి దేవయ్య అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా పాషా మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం భవననిర్మాణ కార్మికుల్లాగా ట్రాన్స్‌పోర్టు కార్మికులకు వెల్ఫేర్‌బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో బి.లింగస్వామి, కొంతం శ్రీనివాస్‌రెడ్డి, చిలువేరు ఎల్లయ్య, సుధాకర్, వెంకటేశం, గురువయ్య, నబిబాన్, ఎండి.మహముద్, యువరాజు, మైసయ్య, శివ, నరేందర్, గాలిబ్ పాల్గొన్నారు.



పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

బీబీనగర్ : పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు.మండల పరిధిలోని కొండమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2004 - 2005 సంవత్సరం 10వ తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం తాము పదవతరగతి 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు.ఈసందర్భంగా విద్య నేర్పిన గురువులకు శాలువాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపకాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీరేశం, సత్యనారాయణ, రామయ్య, సుధాకర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, నరేందర్, శ్రీనివాస్, పూర్వ విద్యార్థులు మహేందర్, శ్రీనివాస్, అభిలాష్, రవి, భాను, ప్రకాష్, మహిపాల్ రెడ్డి, పూర్ణిమ, ప్రేమలత, గీత, వీరబాబు, శంకర్, రాజశేఖర్, వెంకటేష్, సురేష్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

రైతులను నట్టేటా ముంచిన సీఎం కేసీఆర్

- టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి ఉపేందర్‌రెడ్డి

నవతెలంగాణ-ఆలేరురూరల్

వందల మంది ఉద్యమకారుల ప్రాణత్యాగం చేసి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం ఈనాడు అక్రమార్కుల పాలైందని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి ఆరోపించారు.ఆదివారం ఆయన కొల్లూరులో ఒక ప్రకటనలో తెలుపుతూ ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణలో చనిపోయిన రైతులను పరామర్శించని కేసీఆర్ వేరే రాష్ట్రాల్లో చనిపోయిన రైతులకు ఆర్థికసాయం చేయడం విడ్డూరంగా ఉందన్నారు.వరి వేస్తే ఉరి అన్న సీఎం కేసీఆర్ రైతు వేదికల వద్ద రైతు సంబురాలు చేసుకోవడం సిగ్గుచేటన్నారు.కాంగ్రెస్ హయాంలో రైతులకు సబ్సిడీపై పనిముట్లు అందించే వారమన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సబ్సిడీలను మొత్తం తీసేసిందని తెలంగాణలో రైతులు ఎవరు సంతోషంగా లేరన్నారు.తెలంగాణ ప్రజలు సకల జనుల సమ్మె పోరాటాలు నిర్వహించి సాధించుకున్న తెలంగాణలో చివరకు అన్యాయాలు, అక్రమాలు, దౌర్జన్యాలు మిగిలిపోయాయన్నారు.రాష్ట్రంలో ఎక్కడ చూసినా అవినీతి రాజ్యం ఏలుతుందని విమర్శించారు.అభివృద్ధి పనుల పేరిట కమీషన్లు దండుకుంటూ రాని ఇక్కడ చూసిన కమీషన్ల వ్యామోహం తప్ప అభివృద్ధిపై చిత్తశుద్ధి లేదన్నారు.అధికార పార్టీకి ఉపయోగపడే ప్రయోజనాలు తప్ప ప్రజలకు ఉపయోగపడే ప్రయోజనాలు మరిచారన్నారు తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని పేర్కొన్నారు.కేసీఆర్‌అవినీతి కుటుంబ పాలన ప్రజాసామ్యానికి మొదటి శత్రువులన్నారు.పేదలను దోచుకునే అవినీతిపరులను కాంగ్రెస్ వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు.

రెండు నెలలైనా ధాన్యం కొలుగోలు పూర్తి చేయని ప్రభుత్వం

నవతెలంగాణ-మోత్కూర్



ప్రభుత్వం రెండు నెలలైనా ధాన్యం కొనుగోలు పూర్తి చేయకపోవడంతో రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే పడిగాపులు పడుతున్నారని, ప్రభుత్వం తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో మునిగిపోయి రైతులను విస్మరించిందని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు విమర్శించారు.ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రైతులు అకాల వర్షాలతో ధాన్యం తడిసి మొలకెత్తి, రంగు మారి నష్టపోతున్నారని, ధాన్యం అమ్ముకోవడానికి పడరాని పాట్లు పడుతున్నా వారిని పట్టించుకునే నాథుడే కరువయ్యాడని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అకాలవర్షాలతో పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.10వేల సాయం చేస్తామని చెప్పగా దాని ఊసే లేదని, తడిసి మొలకెత్తిన, రంగు మారిన ధాన్యాన్ని కొంటామని చెప్పినా కొనుగోలుకేంద్రాల్లో కొనడం లేదన్నారు. మిల్లులో తరుగు పేరుతో కోత పెడుతున్నా, లారీల యజమానులు బస్తాకు రూ.10 డిమాండ్ చేస్తున్నా ఎవరు పట్టించుకోవడం లేదని తెలిపారు. పాలడుగు ఐకేపి కేంద్రంలో ఇంకా 90 మంది రైతులకు చెందిన ధాన్యం ఉందని, లారీల కొరతతో ధాన్యం కొనక పోవడంతో రైతులు ధర్నాలు చేయాల్సి వస్తుందని, అయినా అధికారుల్లో చలనం లేదన్నారు. ఒకవైపు ధాన్యం కొనక, మరోవైపు అమ్ముకున్న ధాన్యానికి డబ్బులు రాక వానాకాలం సీజన్ మొదలు కావడంతో పెట్టుబడి కోసం రైతులు తిప్పలు పడుతున్నారన్నారు. రెండు నెలలవుతున్నా ధాన్యం కొనక రైతులు కన్నీరు పెడుతుండగా ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాల పేరుతో సంబరాలు చేసుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. ప్రభుత్వం స్పందించి కొనుగోలు కేంద్రాల్లోని పూర్తి ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలని, రైతులకు డబ్బులు చెల్లించాలని, లేనిపక్షంలో తహసీల్దార్ కార్యాలయ ముట్టడి చేపడతామని హెచ్చరించారు.

దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఉచిత వైద్యశిబిరం



నవతెలంగాణ-భువనగిరిరూరల్

తెలంగాణ ఏర్పడి పదేండ్లు పూర్తయిన సందర్భంగా నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఆర్ కె హాస్పిటల్, చావా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో భువనగిరి పరిసర ప్రాంతాలలో గల తండాలలో ప్రతి ఆదివారం ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించనున్నట్లు శ్రీ ఆర్‌కె హాస్పిటల్ అధినేత డాక్టర్ రాజకుమార్ పేర్కొన్నారు.ఇందులో భాగంగా తుర్కపల్లి మండలం జగతిరామ్‌తండాలో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించి, హాజరైన ప్రజలకు బీపీ, షుగర్, దంతపరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన మందులను పంపిణీ చేశామని డాక్టర్ అశ్లేష తెలిపారు.తాము నిర్వహించే పల్లెకు వైద్యం కార్యక్రమంతో పాటు ప్రతి ఆదివారం తండా గ్రామపంచాయతీలలో ఈ ఉచిత దంత వైద్యశిబిరాలను తెలిపారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అవగాహనా కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నునావత్ లలిత ఉపేందర్‌నాయక్ మాట్లాడుతూ తండా పంచాయతీలలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి తమ గ్రామ ప్రజలకు సేవలందించాలనుకోవడం చాలా సంతోషకరంగా ఉందన్నారు.మరిన్న వైద్యశిబిరాలను తండా పంచాయతీలలోని ప్రజలకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పిస్తూ వారికి అవసరమగు సూచనలు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నునావత్ భాస్కర్‌నాయక్, ఎంపీటీసీ ధీరావత్ ప్రతిభ రాజేష్‌నాయక్, గ్రామపెద్దలు,ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

మునుగోడును అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా

నవతెలంగాణ-చౌటుప్పల్



మునుగోడు నియోజకవర్గంతో పాటు, చౌటుప్పల్ మున్సిపాలిటీని అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు.ఆదివారం చౌటుప్పల్ మున్సిపాలిటీలోని 13వ వార్డులో నిర్మాణం చేస్తున్న డ్రయినేజీ నిర్మాణపనులను ఆయన ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు.ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరిస్తున్నానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మెన్ చింతల దామోదర్‌రెడ్డి, కౌన్సిలర్ సుల్తాన్‌రాజు, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, మార్కెట్ మాజీ చైర్మెన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు తూర్పునూరి నర్సింహాగౌడ్, చాగోని వెంకటేశ్‌గౌడ్, మహేష్‌గౌడ్, కాలనీ ప్రజలు పాల్గొన్నారు



ఘనంగా సురక్ష దినోత్సవం

- పోలీస్ అమరవీరులను కుటుంబాలను సన్మానించిన కలెక్టర్

నవతెలంగాణ-భువనగిరిరూరల్

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సురక్ష దినోత్సవాన్ని పురస్కరించుకొని పోలీస్, ఎక్సైజ్‌శాఖ ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలోని టౌన్ పోలీస్‌స్టేషన్ నుండి 100 మీటర్ల జాతీయజెండాతో కలెక్టర్ కార్యాలయం వరకు పోలీస్, ఎక్సైజ్ శాఖ, సిబ్బందితో పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించారు.అనంతరం కలెక్టరేట్ కార్యాలయంలో తెలంగాణ, పోలీస్ అమరవీరుల కుటుంబాలను కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ పమేలాసత్పతి, డీసీపీ రాజేష్‌చంద్ర,స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ నవీన్‌కుమార్, జిల్లా యువజన, క్రీడల అధికారి ధనుంజయ, కలెక్టరేట్ పరిపాలనాధికారి నాగేశ్వరాచారి, పోలీస్, ఎక్సైజ్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.



రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్రగాయాలు

నవతెలంగాణ-మోత్కూరు

మోత్కూరు మండలం అనాజిపురం చౌరస్తాలో ఆదివారం ఆటోను లారీ ఢీకొట్టడంతో ముగ్గురికితీవ్రగాయాల య్యాయి.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలం మనిమద్దె గ్రామానికి చెందిన భార్యాభర్తలు నర్సింహ, రాములమ్మ కొత్తపల్లి గ్రామానికి చెందిన బాలె కృష్ణ ఆటోలో సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండలం జలాల్‌పురం గ్రామానికి వెళు తున్నారు.మోత్కూరుమండలం అనాజిపురం ఎక్స్‌రోడ్డు వద్దకు రాగానే వలిగొండ నుంచి తిరుమలగిరి వైపు వెళుతున్న లారీ ఆటోను ఢీకొట్టింది. దీంతో ఆటోలో ఉన్న ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు.వారికి స్థానికంగా చికిత్స చేయించి 108లో మోత్కూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. లారీ డ్రైవర్ లారీని అక్కడే వదిలి పరారైనట్టు తెలిసింది.



మృతుని కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-మోత్కూరు

మోత్కూరు మండలం దాచారం గ్రామానికి చెందిన చిల్లరగంగయ్య మృతి చెందగా ఆదివారం సర్పంచ్ అండెం రజితరాజిరెడ్డి, మాజీ సర్పంచ్ కడమంచి వస్తాద్, కర్నె జ్యోతివీరేశంతో పాటు పలువురు నాయకులు ఆయన భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలేసి నివాళులర్పించారు.సర్పంచ్ అండెం రజితరాజిరెడ్డి రూ.5వేలు, కర్నె జ్యోతివీరేశం రూ.5 వేలు, మాజీ సర్పంచ్ వస్తాద్ రూ.3 వేల ఆర్థికసాయాన్ని కుటుంబసభ్యులకు అందజేసి సంతాపం తెలిపారు.ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎం.ధనమ్మమల్లయ్య, మాజీ ఉపసర్పంచ్ కె.లింగయ్య, వార్డు సభ్యులు బి.మల్లయ్య, జె.లింగయ్య, సీహెచ్.పర్వతాలు, ఎన్.నరేందర్, బి.అవిలయ్య, మహేష్, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

కొలనుపాకలో భారీ వర్షం

నవతెలంగాణ-ఆలేరు రూరల్



మండలంలోని కొలనుపాక గ్రామంలో ఉరుములు, మెరుపులతో కూడిన భారీవర్షం ఆదివారం కురిసింది.గ్రామంలో బోనాలపండుగ సందర్భంగా వనభోజనాలు నిర్వహించారు. మధ్యాహ్నం సమయంలో ఈదురుగాలులు వీచి భారీ వర్షం కురువగా గ్రామం నుండి బావుల దగ్గరికి వెళ్లిన ప్రజలు నానాఇబ్బందులు పడాల్సిన పరిస్థితి వచ్చింది.సుమారు రెండుగంటల పాటు విద్యుత్ అంతరాయం ఏర్పడి అక్కడక్కడ చెట్లకొమ్మలు విరిగి రోడ్ల మీద పడ్డాయి.వాటిని తీయడానికి గ్రామపంచాయతీ సిబ్బంది నానాఅవస్థలు పడ్డారు.